# వివక్ష లేని సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలి

**జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్**

**వికారాబాద్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :** సామాజిక న్యాయం, వివక్ష లేని సమాజాన్ని నిర్మించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పిలుపునిచ్చారు. బుధవారం కలెక్టరేటులోని సమావేశ మందిరంలో తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, జిల్లా అధికారులు, సిబ్బందితో కలిసి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, భారతదేశానికి స్వాతంత్రం వచ్చినప్పటికీ సామాజికపరంగా, వివక్షతో కూడిన సమాజంలో మార్పు రావాలన్న సదుద్దేశంతో ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 4వ తేదీన తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రజలందరూ సమానత్వం, న్యాయం, గౌరవం కోసం నిలబడాలని, ఏ రూపంలోనైనా అన్యాయాన్ని ఎప్పుడూ సమర్థించవద్దని కలెక్టర్ సూచించారు. భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ ఎన్నో విలువలతో కూడిన రాజ్యాంగాన్ని రూపొందించడం జరిగిందని, రాజ్యాంగ సూత్రాల ు సమర్థిస్తూ న్యాయమైన, సామరస్య పూర్వకమైన, సాధికారత కలిగిన తెలంగాణ, భారతదేశ కోసం కృషి చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎన్నికల వ్యయ పరిశీలకులు రమేష్, జిల్లా అదనపు కలెక్టర్ రాజేశ్వరి, డిఆర్ఓ మంగీలాల్, ఆర్డీఓ వాసు చంద్ర, డిబిసిడిఓ మాధవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




ప్రతిజ్ఞ చేస్తున్న జిల్లా కలెక్టర్, ఇతర అధికారులు



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## కొత్త ప్రచారలోకం



మున్సిపల్ ఎన్నికలలో ప్రచారం కొత్త పుంతలు తొక్కుతోంది. ఓటర్లను ఆకర్షించేందుకు పట్టణంలోని 9 వార్డు శ్రీకాంత్ కాలనీలో కాంగ్రెస్ అభ్యర్థి గుర్రం కేశవులు కాంగ్రెస్ జెండా రంగులతోపాటు తన ఫొటో ముద్రించి ఉన్న పెద్ద సైజు ఆక్సిజన్ బెలూన్ ఎగురవేయించారు. వాణిజ్య ప్రకటనల కోసం కార్పొరేట్ సంస్థల తరహాలో కేశవులు ప్రచారానికి తెర లేపడం అందరినీ ఆకర్షిస్తోంది.

– ప్రభాతవార్త, ఆమనగల్లు



## కనీస వసతులు లేవ్..

**అలక్ష్యాన్ని సహించలేకే బరిలోకి దిగాం**

**బిజెపి అభ్యర్థి వకుళాదేవి కుమారుడు వంశీకృష్ణ**

**షాద్‌నగర్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :** పాత రాజకీయాలను కాదు.. కొత్త రాజకీ యాలను ఆశీర్వదించండి.. 19 సంవత్సరాలుగా ప్రజల మధ్యనే ఉంటూ సేవలు అందిస్తున్న నన్ను గుర్తించి మా అమ్మ వకుళాదేవిని గెలిపించండి.. మీరు వేసే ప్రతి ఓటు.. హిందుత్వానికి చోటు.. అని బిజెపి యువనేత వంశీకృష్ణ అన్నారు. పట్టణంలోని 24 వవార్డులో కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆయన తల్లి వకుళా వకుళా దేవి తరపున ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తన తల్లిని కౌన్సిలర్‌గా గెలిపించి సనాతన ధర్మం సువర్ణ భవిష్యత్తు వరకు ప్రయాణించడమే లక్ష్యం అని, వార్డును ఆదర్శం వార్డుగా తీర్చిదిద్దాలను సంకల్పంతో తల్లి మిగతా 2లో



18వ వార్డులో ఓటరుతో మాట తీసుకుంటున్న ఎమ్మెల్యే

## ఒట్టేసి చెప్పండి ఓటేస్తామని..

**ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

బుధవారం రెండవ వార్డులో బచ్చలి నరేష్ తరపున ప్రచారం చేశారు. వయసులో పెద్దవారికి పాదాభివందనం చేస్తూ ఆకట్టుకున్నారు. వార్డు పెద్దలతో మాటామంతి కలిపారు. ఒట్టేసి చెబుతున్నాం.. కాంగ్రెస్‌కే ఓటేస్తాం అంటూ వారు మాట ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని గెలిపించండి, అభివృద్ధిని నాకు వదిలేయండి.. అంటూ ప్రతి ఒక్కరికి విజ్ఞప్తి చేశారు. మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ మున్సిపాలిటీ చరిత్రలో ఇంత వేగంగా అభివృద్ధి ఎప్పుడు జరగలేదని అన్నారు.

-ప్రభాతవార్త, షాద్‌నగర్

# కాజా ఎవరికో?

## కొత్త వ్యూహాలకు తెరలేపిన రాజకీయ పక్షాలు

- మున్సిపల్స్ ప్రకారమే అభ్యర్థుల ఎంపిక
- బలప్రదర్శనలు, ఒత్తిళ్లకు తావులేకుండా నిర్ణయం
- కాంగ్రెస్, బిఆర్ఎస్ మధ్యే ప్రధాన పోటీ
- షాద్‌నగర్ బరిలో 92 మంది
- 81 మంది కొత్త ముఖాలే..
- 19 స్థానాలకే పరిమితమైన బిజెపి
- స్వతంత్ర భావాలతో 13 మంది ..

**షాద్‌నగర్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :** మున్సిపల్ ఎన్నికల బరిలో అన్ని పార్టీలు కొత్త వ్యూహాలకు తెరలేపాయి. దీర్ఘకాలంగా పోటీలో నిలుస్తూ వచ్చిన నేతలను ఈసారి పక్కన పెట్టాయి. కొత్త వ్యక్తులను రంగంలోకి దింపటం ద్వారా ఏ విధమైన ఆరోపణలకు ఆస్కారం లేకుండా అందరి మన్ననలు చూరగొనచ్చన్న భావనతో ఆచితూచి అభ్యర్థులను ఎంపిక చేశారు. మొత్తం 147 మంది నామినేషన్లు వేయగా ఇందులో 55 మంది విత్ డ్రా చేసుకున్నారు. ఎన్నికల బరిలో చివరగా 92 మంది అభ్యర్థులు నిలిచారు. గెలుపే లక్ష్యంగా సాగుతున్న రాజకీయ చదరంలో హోరాహోరీ పోరుకు బిఆర్ఎస్, కాంగ్రెస్ స్కెచ్ రెడీ చేయగా.. అందులో పావులుగా ఉన్న తాజా ముఖాల్లో ఎంతమందికి కాజా దొరుకుతుందోనన్న ఉత్కంఠ నెలకొంది.

**ఫలించిన బుజ్జగింపులు**




కాంగ్రెస్‌లో చోటుచేసుకున్న టికెట్ వార్‌లో ఆ పార్టీ పెద్దలు చేసిన రాజకీయం పనిచేసింది. షాద్‌నగర్‌లో మొత్తం 28 వార్డులు ఉండగా కాంగ్రెస్ నుంచి అత్యధికంగా నామినేషన్ దాఖలు చేశారు. ఒక వార్డులో ఒకరి కంటే పోటీలో ఉంటే ఓట్లు సహజంగా చీలిపోవడం ఖాయం. అదే భయంతో తిరుగుబాటు నేతలను పోటీ ఉపసంహరింపచేయటానికి అగ్రనేతలు శతవిధాల చేసిన ప్రయత్నాలు ఫలించారు. చాలా వరకూ వెనక్కి తగ్గటంతో లైన్‌క్లియర్ అయింది.

ప్రస్తుతం బరిలో ఉన్న వారిలో కాంగ్రెస్, బిఆర్ఎస్‌లు అన్ని వార్డులలో పోటీ చేస్తుండగా, భారతీయ జనతా పార్టీ 19 స్థానాల్లో బరిలో ఉంది. మిగతా పార్టీలలో బిఎస్‌పి ఒకటి, సిపిఐ ఒకటి, ఎంఐఎం ఒకటి, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ ఒకటి చొప్పున పోటీ చేస్తుండగా, 13 మంది స్వతంత్ర అభ్యర్థులు రంగంలో ఉన్నారు. వీరిలో ఒకటి రెండు చోట్ల కాంగ్రెస్, బిఆర్ఎస్ మిగతా 2లో



షాద్‌నగర్ రెండవ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి బచ్చలి నరేష్ ప్రచారం



కొత్తగా బరిలోకి దిగిన బిఆర్ఎస్ నాయకుల ప్రచార దృశ్యం

## ఇంకో 5 రోజులే

**ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

పుర పో... ప్రచారానికి ఐదు రోజులే గడువు మిగిలింది. ప్రధాన పార్టీల అభ్యర్థులు ఇప్పటికే వార్డులను నాలుగైదు సార్లు చుట్టేశారు. నోటిఫికేషన్ వెలువడక ముందే చాలామంది అభ్యర్థులు వార్డులలో ఓటర్లను కలిశారు. దానివల్ల నామినేషన్ల ప్రక్రియ పూర్తి కాగానే ప్రచారానికి పెద్ద ఇబ్బందులు కలుగలేదు. ఈనెల 11న జరుగుతున్నందున రెండు రోజుల ముందుగానే ప్రచారానికి తెర పడుతుంది. మిగతా 2లో

- జోరు పెరిగిన మున్సిపల్ ప్రచారం
- స్టార్ కాంపెయినర్‌గా రానున్న సిఎం
- పరిగి వేదికగా బహిరంగ సభకు ఏర్పాట్లు
- తాండూరుకు మంత్రి శ్రీధర్‌బాబు
- ఎంఐఎం అభ్యర్థుల కోసం అక్బర్ ఫోకస్
- రసవత్తరంగా మారుతున్న పురపోరు



తాండూరు రెండవ వార్డులో ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి ప్రచారం

# బరిలో భార్యాభర్తలు

**9వ వార్డు నుంచి వేణుగోపాల్.. 28 వార్డులో లక్ష్మీప్రసన్న..**

**బిఆర్ఎస్ శిబిరంలో కొత్త ఎత్తుగడలు**

**వేణుగోపాల్‌ను మున్సిపల్ చైర్మన్‌గా ఎంపికచేసే అవకాశం**

**షాద్‌నగర్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :** బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో గాంధీనగర్ కౌన్సిల స్థానం నుండి పోటీ చేసిన నరేందర్ మున్సిపల్ కౌన్సిలర్‌గా గెలుపొంది మున్సిపల్ చైర్మన్ అయ్యారు. అదే సమయంలో ఆయన సతీమణి మహేశ్వరి కూడా ఇద్దరు కలిసి వేరువేరు వార్డులో పోటీ చేశారు. అయితే భార్యాభర్తలు ఇద్దరు గెలిచి మున్సిపల్ పీఠాన్ని అధిష్టించారు. ఇప్పుడు మళ్లీ సేమ్ అదే విధంగా బిఆర్ఎస్ పార్టీ అదే ఫార్ములాను తెరపైకి తీసుకువచ్చింది. గతంలో లాగానే ఇప్పుడు కూడా ఇదే వార్డు నుండి చేగురు లక్ష్మీ ప్రసన్న, ఆమె భర్త చేగూరు వేణు ఇరువురు పోటీ చేస్తుండడంతో హిస్టరీ మళ్లీ రిపీట్ అవుతుందా అని పలువురు చర్చించుకుంటున్నారు.



పతి ఉన్నచోట సతికి.. సతి ఉన్నచోట పతికి.. ఇద్దరికీ ఒకే పార్టీ నుంచి టికెట్ ఇవ్వడం అనేది విశేషం.. కానీ సౌమ్యుడుగా, సేవకుడుగా, వార్డులో ఉన్న ఆదరణను దృష్టిలో పెట్టుకొని షాద్ నగర్ బీఆర్ఎస్ అగ్ర నాయకులు రాజకీయంగా వీరికి ప్రోత్సాహం ఇచ్చారు. పట్టణంలోని 09వ వార్డు నుంచి మాజీ వార్డు సభ్యుడు చేగురు వేణుగోపాల్ కు అవకాశం కల్పించడమే కాకుండా, అతని సతీమణి చేగురు లక్ష్మీ ప్రసన్నకు 28వ వార్డు నుంచి అవకాశం కల్పించారు. దీనితో భార్యాభర్తలు ఒకరికొకరు సహకరించుకుంటూ విజయం వైపు దూసుకుపోతున్నారు. ఇంటింటి ప్రచారాల ద్వారా నిత్యం ప్రజల్లో ఉంటూ తమకు విజయాలు అందించాలని కోరుతున్నారు. దసరా నవరాత్రులైన, వినాయక చవితి నవరాత్రులైన గాంధీ నగర్‌లో ముందుండి నడిపించడమే కాకుండా ఆర్థిక సహాయం అందించి వేడుకలను వైభవంగా నిర్వహించే వేణుగోపాల్‌కు వార్డు పరిధిలో చాలా మంచి పేరు ఉంది. ఎవరికి ఏ కష్టం వచ్చినా ఆదుకునే వ్యక్తిగా గుర్తింపు ఉంది. ఈ నేపథ్యంలోనే రంగంలోకి దిగిన ఈ ఆదర్శ దంపతులకు అడుగడుగున వార్డులో ఆదరణ కనిపిస్తోంది. ఎక్కడ చూసినా ప్రజల్లో వీరి పేరే వినిపిస్తుంది. ప్రస్తుతం ఈ భార్యాభర్తలు చేస్తున్న ఇంటింటి ప్రచారంలో కూడా ప్రజలు అడుగడుగునా నీరాజనం అందిస్తుండడం విశేషం.

**చైర్మన్ రేసులో చేగూరి..?**

ఇదిలా ఉంటే బీఆర్ఎస్ మున్సిపాలిటీ చైర్మన్ రేసులో చేగూరి వేణుగోపాల్ ఉన్నట్లు తెలుస్తుంది. వివిధ కార్యక్రమాల ద్వారా మంచి పేరు తెచ్చుకొని సౌమ్యుడుగా గుర్తింపు ఉండడం, చైర్మన్ స్థానం బీసీ రిజర్వుడ్ అయిన నేపథ్యంలో బీసీకి అవకాశం మిగతా 2లో

# స్కూల్ బస్సు బోల్తా

**15 మందికి విద్యార్థులకు స్వల్ప గాయాలు**

**డాన్స్ ప్రాక్టీస్ కోసం వెళ్లి వస్తుండగా**

**టైర్ పంచర్ అవడంతో డివైడర్‌ను ఢీకొట్టిన బస్సు**

**పెను ప్రమాదం తప్పింది : ఆర్టీవో వెంకట్ రెడ్డి**

**ఫిట్‌నెస్ లేకపోవడమే బస్సు ప్రమాదానికి కారణం: తల్లిదండ్రుల ఆందోళన**

**చేవెళ్ల, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** స్కూల్ బస్ బోల్తా పడి పలువురు విద్యార్థులకు గాయాలైన సంఘటన మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని మృగవని పార్కు వద్ద చోటుచేసుకుంది. హైదరాబాద్ బీజాపూర్ హైవే పై స్కూల్ బస్ బోల్తా పడిందన్న విషయం తెలుసుకున్న ఫ్యూచర్ సిటీ డిసిపి యోగేష్ గౌతమ్ మొయినాబాద్ సీఐ పవన్ కుమార్ రెడ్డి పోలీస్ సిబ్బంది హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్నారు. బస్సులో ఉన్న విద్యార్థులను వాహనదారుల సహాయంతో బయటకి తీసి గాయపడిన వారిని సమీపంలోని సాదన్ ఆసుపత్రికి తరలించారు. బస్సులో ఉన్న విద్యార్థులు బస్సు బోల్తా పడడంతో భయభ్రాంతులకు గురై రోదించడం మొదలు పెట్టారని ప్రత్యక్ష సాక్షులు వివరించారు. ఈ సందర్భంగా డిసిపి యోగేష్ గౌతం మాట్లాడుతూ గండిపేట్ మండల్ జిహెచ్ఎంసి పరిధిలోని బండ్లగూడ జాగీర్‌లో గల హైదరాబాద్ స్కూల్ ఆఫ్ ఎక్సెలెన్స్ స్కూల్ యాన్యువల్ డే ఫంక్షన్ ఉండడంతో విద్యార్థులు డాన్స్ ప్రాక్టీస్ కొరకు స్కూల్ బస్లో మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని అజిత్ నగర్ చౌరస్తాలో గల చాందిని గార్డెన్‌కు వచ్చి తిరిగి వెళుతున్నారని తెలిపారు. మృగవాని పార్కు వద్దకు రాగానే టైరు పంచర్ కావడంతో డివైడర్ పై ఉన్న స్తంభాన్ని మిగతా 2లో



# కేతిరెడ్డిపల్లిలో మహిళా న్యాయవాది హత్య

**వ్యవసాయ భూమిలో కత్తితో మెడ కోసేసిన అన్న**

**ఆస్తి తగాదాలే కారణం : డిసిపి**

**హత్యాయత్నం జరుగుతోందని ఫిర్యాదు చేసిన బాధితురాలు**

**పోలీసుల నిర్లక్ష్యంగా వ్యవహరించారని న్యాయవాదుల నిరసన**

**కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్**

**చేవెళ్ల, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** ఆస్తగాదాల్లో సొంత అన్న కాలాంతకుడై తోడబుట్టిన చెల్లెను కడతేర్చిన సంఘటన మొయినాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కేతిరెడ్డిపల్లి గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. ఫ్యూచర్ సిటీ డిసిపి యోగేష్ గౌతమ్ తెలిపిన వివరాల ప్రకారం.. మొయినాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కేతిరెడ్డిపల్లి గ్రామంలో గూటికే శాంతయ్యకు ఇద్దరు భార్యలు. పెద్ద భార్య మల్లమ్మకు పిల్లలు లేరు. చిన్న భార్య వెంకటమ్మకు నలుగురు సంతానం. ఇద్దరు కొడుకులు ఇద్దరు కూతుర్లు. ఒక కొడుకు మరణించాడు. పెద్దకూతురుకు వివాహమైంది. చిన్న కూతురు స్వప్న ఎల్.ఎల్.బి చదువుకుంటూ ఇద్దరు తల్లులతో కలిసి కేతిరెడ్డిపల్లి గ్రామంలోనే ఉంటోంది. స్వప్నకు తోడబుట్టిన అన్న మాత్రం మొయినాబాద్ మండల కేంద్రంలో భార్య పిల్లలతో నివాసముంటున్నాడు. శాంతయ్యకు 10 ఎకరాల పట్టాభూమి ఉంది. ఆయన మరణానంతరం కొడుకు గుటికే రాజు పేరు మీద 6 ఎకరాలు, మల్లమ్మ, వెంకటమ్మ పేర్లపై 4 ఎకరాల పొలం విరాసత్ అయ్యింది. అయితే సుమారు రెండు సంవత్సరాల క్రితం వెంకటమ్మ మల్లమ్మ 4 ఎకరాల పొలానికి సంబంధించి రైతుబంధు సొమ్మును ఇద్దరి అమ్మలను తాసిల్దార్ కార్యాలయానికి తీసుకెళ్లి అక్కాచెల్లెళ్లకు తెలవకుండా అతని పేరిట మిగతా 2లో

## ఇది బిజెపికి కీలక సమయం

**కేంద్ర నిధులతోనే పల్లె నుంచి పట్టణం వరకూ వెలుగులు**

**ప్రజలు ఈ విషయాన్ని గమనించాలి**

**ఎన్నికల ప్రచారంలో ఈటల**

**మేడ్చల్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఒక్క హామీని నెరవేర్చలేక విఫలమైందని, అయినా మేడ్చల్ ఎమ్మెల్యే తన పదవి ఉన్న ఒకటే లేకపోయినా ఒకటే అన్నట్లుగా ప్రజలను మభ్యపెట్టి కాలం వెళ్లదీస్తున్నారని మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజందర్ అన్నారు. ఎల్లంపేట మున్సిపాలిటీలోని రావల్‌కోల్, సైదోనిగడ్డ తండా, గూడెం గడ్డ తండా, నూతన్‌కల్, బండమాదారం, శ్రీరంగవరం, మైసిరెడ్డిపల్లి, డబిల్‌పూర్ మిగతా 2లో



మాట్లాడుతున్న ఈటల

## మాయచేయటానికి మళ్లీ వస్తున్నారు | మోసపోకండి

**పదేళ్లు అధికారంలో ఉన్నా ఆమనగల్లును పట్టించుకోలేదు**

**ప్రజల ఆకాంక్షలకు తూట్లు పొడిచారు**

**కాంగ్రెస్‌ను ఆదరించండి..అభివృద్ధి చేసి చూపిస్తాం**

**ఎన్నికల ప్రచారంలో మంత్రి వాకిటి శ్రీహరి**

**ఆమనగల్లు, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** ప్రభుత్వ తోడ్పాటుతోనే గ్రామాలు పట్టణాలు అభివృద్ధికి నోచుకుంటాయని మంత్రి వాకిటి శ్రీహరి స్పష్టంచేశారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీని అన్ని వార్డులలోనూ గెలిపిస్తే ప్రభుత్వ సహకారం మరింత పెరిగి మున్సిపాలిటీ అన్ని విధాల అభివృద్ధి సాధిస్తుందని విజ్ఞప్తిచేశారు. ఆమనగల్లు పట్టణంలో బుధవారం స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డితో కలిసి మున్సిపల్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పట్టణం లోని 7, 8 వార్డులలో పార్టీ శ్రేణులతో కలిసి విస్తృతంగా పర్యటించి అధికార పార్టీ కాంగ్రెస్ మిగతా 2లో





అభ్యర్థులకు ఎన్నికల ఖర్చుపై అవగాహన కల్పిస్తున్న మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్

## ఎన్నికల ఖర్చు లెక్కలలో పారదర్శకత పాటించండి

**శామీర్‌పేట, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :** మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులకు ఎన్నికల ఖర్చులపై అలియాబాద్ మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్, సంబంధిత అధికారులు అవగాహన కల్పించారు. బుధవారం శామీర్‌పేట మండలం అలియాబాద్ మున్సిపల్ కార్యాలయంలో ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులకు ప్రచార ఖర్చుల విషయంపై సంబంధిత అధికారులు అవగాహన కల్పించారు. జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకురాలు సునయాన చౌహాన్, మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్‌ల ఆధ్వర్యంలో అభ్యర్థులకు అవగాహన కార్యక్రమం జరిగింది. ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు మిగతా 2లో

## పాతకక్షల నేపథ్యంలో హత్య

**ధారూరు, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :** చిన్న పాటి కోడి పంచాయతీ చివరకు ఇద్దరి ప్రాణాలు బలిగొంది. ఈ విషాద ఘటన వికారాబాద్ జిల్లా ధారూర్ మండల కేంద్రంలో చోటు చేసుకుంది. గత ఏడాది మొదలైన ఘర్షణ, పగగా మారి బుధవారం నాటి హత్యకు దారితీసింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ధారూరు మండలం రాంపూర్ తండాకు చెందిన మోహన్ అనే వ్యక్తి కోడిని చంపారనే నేపథ్యంలో 2025 ఆగస్టు 1న అదే గ్రామానికి చెందిన శంకర్ నాయక్ కుటుంబంతో గొడవ జరిగింది. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన మోహన్, ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆగస్టు 9న మృతి చెందాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు శంకర్ నాయక్, అతని భార్య లక్ష్మీబాయ్, మిగతా 2లో



## ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలి

**-జిల్లా ఎన్నికల పరిశీలకులు జి.రవి**

**వికారాబాద్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :** ఎన్నికల నిబంధనల మేరకు ప్రజాస్వామ్యబద్ధంగా, సామరస్యంగా ఎన్నికల ు పారదర్శకంగా నిర్వహించేలా సహకరించాలని జిల్లా ఎన్నికల పరిశీలకులు జి. రవి అన్నారు. బుధవారం వికారాబాద్ పట్టణ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ బరిలో పాల్గొంటున్న అభ్యర్థులకు ఎన్నికల నియమావళి, ప్రచార సరళి, వివిధ అ నుమతులు, ఎన్నికల్లో మిగతా 2లో

## బిఆర్ఎస్ డబ్బులిస్తే తీసుకోండి

# ఓటు కాంగ్రెస్‌కే వేయండి

**మూడు మున్సిపాల్టీలను 'మోడల్' గా మారుస్తాం**

**మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి**

**శామీర్‌పేట,(మేడ్చల్ జిల్లా ప్రతినిధి), ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే మేడ్చల్ జిల్లాలోని మూడు మున్సిపాల్టీలను అభివృద్ధిలో మోడల్‌గా తీర్చిదిద్దుతామని, కాంగ్రెస్‌ను గెలిపించండి, శాశ్వతంగ ఉన్న సమస్యలను పరిష్కరిస్తామని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి స్పష్టం చేశారు. ఎన్నికల్లో బిఆర్ఎస్ వారు డబ్బులు ఇస్తే తీసుకొని ఓట్లు మాత్రం కాంగ్రెస్ పార్టీకి వేయాలని ఆయన కోరారు. కుమార్తె మిగతా 2లో



ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

## ఇంకో ఐదు రోజులే

(మొదటి పేజీ తరువాయి)

తాండూరు, వికారాబాద్, పరిగి, కొడంగల్ మున్సిపాలిటీలకు ఎన్నికలు జరుగుతున్న విషయం తెలిసిందే. అయితే, తాండూరు, వికారాబాద్ మున్సిపాలిటీల్లోనే రసవత్తరమైన పోరు సాగుతున్నది. ఎన్నికల ప్రచారానికి స్టార్ కాంపెయినర్‌గా సీఎం రేవంత్‌రెడ్డి పరిగిలో పర్యటించనున్నారు. ఎమ్మెల్యే టీ.రామ్మోహన్‌రెడ్డి పిలుపు మేరకు సీఎం పర్యటించి ప్రభుత్వం అమలు చేసిన పథకాలు, లగచర్ల అంశాలపై ప్రజలకు వివరించే అవకాశాలు ఉన్నాయి. రైల్వేలైను, కృష్ణా జలాల పథకం వంటి బడా ప్రాజెక్టుల గురించి పునరుద్ఘాటించవచ్చని భావిస్తున్నారు. తాండూరులో కూడా సీఎం పర్యటన కోసం ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి యత్నిస్తున్నారు. వికారాబాద్‌లో స్పీకర్ ప్రసాద్‌కుమార్ కనుసన్నలలో రసవత్తర పోరు సాగుతున్నది. బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఆనంద్ కూడా ధీటుగానే పోరాటం చేపడుతున్నారు. రెండు వార్డులలో కాంగ్రెస్, బీఆర్ఎస్ కౌన్సిలర్లు ఏకగ్రీవం అయిన విషయం తెలిసిందే. అయితే, ఏకగ్రీవం అయినట్లు ప్రకటించిన అరగంటకే విజయలక్ష్మీ విజయకుమార్ కాంగ్రెస్‌లోకి జంప్ కావడం చర్చనీయంగా మారింది. స్పీకర్ కూతురు అనన్యను చైర్‌పర్సన్‌గా చేయాలన్న లక్ష్యంగా పార్టీ శ్రేణులు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. 34 వార్డులు ఉన్న వికారాబాద్‌లో రెండు ఏకగ్రీవం కావడంతో చైర్మన్ పీఠం దక్కించుకునేందుకు మరో 16 మంది గెలవాల్సి ఉన్నది. తాండూరులో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పర్యటనకు ఏర్పాట్లు చేస్తున్నారు. అదేరోజు ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్ధిన్ ఒవైసీ కూడా తాండూరు పర్యటనకు వస్తున్నట్లు సమాచారం. ఇద్దరి పర్యటనలు ఒకే రోజు నిర్వహిస్తే బందోబస్తు కల్పించడం పోలీసులకు సవాలుగా మారుతుందని అనుకుంటున్నారు. ఇలా ఉండగా తాండూరులో ప్రశాంత వాతావరణానికి చెడగొట్టేందుకే ఎంఐఎం నేతల పర్యటన చేపడుతున్నారని బీజేపీ నేత యు.రమేష్‌కుమార్ ఆరోపించారు. హిందూముస్లీములు సోదరభావంతో కొనసాగుతున్నారని తెలిపారు. అక్బర్ పర్యటన రద్దు చేసుకోవాలని సూచించారు. తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి కాంగ్రెస్ అభ్యర్థుల విజయం కోసం కార్నర్ మీటింగులు నిర్వహిస్తున్నారు. బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పీ.రోహిత్‌రెడ్డి కూడా వార్డుల్లో ప్రచారం చేపట్టారు. కొడంగల్ ఇంకా పబ్లిక్ మీటింగుల గురించి నిర్ణయం తీసుకోలేదని సమాచారం. పరిగిలో ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి, బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్‌రెడ్డి ఎన్నికలను సవాలుగా తీసుకున్నారు. తమ పార్టీల అభ్యర్థుల కోసం పావులు కదిపారు.

## కనీస వసతులు లేవ్

(మొదటి పేజీ తరువాయి)

గెలుపుకు తనయుడి ఆరాటం పట్ల పట్టణంలో ఆసక్తి చర్చ జరుగుతుంది. ఈ సందర్భంగా వంశీకృష్ణ మాట్లాడుతూ హిందువులే ఆత్మగా, జాతీయవాదమే జీవన మార్గంగా ముందుకు సాగుతున్నానని, 15 సంవత్సరాల వయసులోనే జాతీయ భావజాలానికి ఆకర్షితునిని ప్రజాసేవ అనే పవిత్ర ప్రయాణాన్ని ప్రారంభించాను అని వెల్లడించారు. ప్రస్తుతం వార్డులో సరైన రహదారులు లేక, వర్షం వస్తే నిలిచిపోయే రహదారులతో పరిస్థితి అస్తవ్యస్తంగా మారిందని అన్నారు. అదేవిధంగా తాగునీటి కొరత విపరీతంగా వేధిస్తుందన్నారు. అభివృద్ధి పేరుతో సంవత్సరాలుగా పాలకులు మోసాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఇవన్నీ చూస్తూ ఊరుకునే నాయకత్వం తనది కాదని, అందుకే సమస్యల పరిష్కారానికి తనకు అవకాశం కల్పించాలని కోరారు. సనాతన ధర్మం నుంచి సువర్ణ భవిష్యత్తు వరకు మార్పులు తెచ్చేది ఓటేనని అన్నారు.

## స్కూలు బస్సు బోల్తా

(మొదటి పేజీ తరువాయి)

వేగంతో బస్సు ఢీకొట్టి బస్సు బోల్తా పడిందన్నారు. ప్రమాద సమయంలో బస్సులో 25 మంది విద్యార్థులు, ఒక స్కూల్ ఆయమ్మ, డ్రైవర్ ఉన్నారు. విద్యార్థుల్లో సుమారు 15 మందికి చిన్నచిన్న స్వల్ప గాయాలు అయ్యాయి. సమీపంలోని సాధన ఆస్పత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు. ప్రమాదం కారణంగా హైదరాబాద్ బీజాపూర్ హైవే పై భారీ ట్రాఫిక్ జామ్ అయింది.

పెను ప్రమాదమే తప్పింది: ఇన్చార్జ్ ఆర్డిఓ వెంకట్ రెడ్డి చేవెళ్ల ఇన్చార్జి ఆర్డీవో వెంకటరెడ్డి మొయినాబాద్ తాసిల్దార్ గౌతం కుమార్ హుటా హుటిన సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. విద్యార్థులకు పెను ప్రమాదమే తప్పిందన్నారు. ముఖ్యంగా పాఠశాల యాజమాన్యాలు బస్సులను ఎప్పటికప్పుడు చెక్ చేస్తూ అనుభవమున్న డ్రైవర్లను తీసుకోవాలన్నారు. ఫీజుల మీద ఉన్న శ్రద్ధ పిల్లల భద్రతపై బాధ్యత లేదని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆర్టీఏ అధికారులు ఫిట్నెస్ లేని స్కూల్ బస్సులకు ఎలా అనుమతిస్తున్నారని ప్రశ్నిస్తున్నారు. పాఠశాల యాజమాన్యాలపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

## బరిలో భార్యాభర్తలు

(మొదటిపేజీ తరువాయి)

ఉండడం ద్వారా చైర్మన్ బరిలో వేణుగోపాల్ ఉన్నట్లు స్పష్టంగా తెలుస్తుంది. అతడు గాని అతని సతీమణి లక్ష్మీ ప్రసన్న గాని టిఆర్ఎస్ అధిక సీట్లు సాధిస్తే చైర్మన్ రేస్‌లోకి వచ్చే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది. పార్టీలోని అగ్రనేతలతో పాటు, పలువురు కౌన్సిలర్లు అభ్యర్థులు కూడా వీరికి సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. దీనితో గెలుపు కోసం భార్యాభర్తలు అహర్నిశలు కృషి చేస్తున్నారు. ప్రజల ఆదరణ కూడా ఈ దంపతులకు విపరీతంగా కనిపిస్తుండడంతో బీఆర్ఎస్ గెలిచే స్థానాలలో ఈ రెండు స్థానాలు ఉండే అవకాశం స్పష్టంగా కనిపిస్తుంది.

## మోసపోకండి

(మొదటిపేజీ తరువాయి)

అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రి వాకిటి మాట్లాడుతూ.. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు ప్రజలను మోసం చేసేందుకు మరోసారి తెరలేపాయన్నారు. ప్రజలు ఆదరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనపై అర్ధరహిత, విషపూరిత ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించి మున్సిపల్ ఎన్నికలలో లబ్ధి పొందేందుకు రెండు పార్టీలు కలిసికట్టుగా కుట్రలు చేస్తున్నాయని ఆరోపించారు. టిఆర్ఎస్ పదేళ్ల పాలనలో గ్రామాలను, పట్టణాలను పట్టించుకోలేదని విమర్శించారు. ధనిక రాష్ట్రాన్ని అప్పుల కుప్పలుగా మార్చి కెసిఆర్ తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు తూట్లు పొడిచారని విమర్శించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయిళ్ల శ్రీనివాస్ గౌడ్ శ్రీపాతి శ్రీనివాస్ రెడ్డి యాట నర్సింహ ముదిరాజ్, గూడూరు శ్రీనివాస్ రెడ్డి, గూడూరు భాస్కర్ రెడ్డి, తెలగ మల్ల జగన్, గుర్రం కేశవులు, వస్పుల మానయ్య, రాములు, సాయి రెడ్డి, ఖాదర్, కృష్ణ నాయక్, వస్పుల శ్రీశైలం, వస్పుల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

# తాజాలలో కాజా ఎవరికో?

(మొదటి పేజీ తరువాయి)

రెబల్స్‌గా పోటీలో దిగారు. వార్డుల వారీగా ఆయా పార్టీల తరఫున పోటీలో ఉన్న అభ్యర్థుల వివరాలు ఇలా ఉన్నాయి.

1వ వార్డు.. కాసోజు శివకుమార్ బిజెపి, ఎండి గౌస్ ఏఐఎంఐఎం, ఇర్ఫాన్ ఖాన్ కాంగ్రెస్, ఎండి యూసఫ్ ఖాన్ ఇండిపెండెంట్, 2వ వార్డ్.. గడియారం శ్యాంసుందర్ బిజెపి, చెట్ల నర్సింలు బిఆర్ఎస్, బచ్చలి నరేష్ కాంగ్రెస్, 3వ వార్డు.. నందారం అశోక్ యాదవ్ బిఆర్ఎస్, పాలాది ఆంజనేయులు బిజెపి, రాజు కాంగ్రెస్, 4వ వార్డు.. చేగూరు పుష్పమ్మ కాంగ్రెస్, వాణి బిఆర్ఎస్ బరిలో నిలిచారు.

5వ వార్డ్ అశ్విని బిఆర్ఎస్, సింగపాగ శిరీష కాంగ్రెస్, జ్యోతి రాణి ఇండిపెండెంట్, 6వ వార్డు కేతావత్ రాజేందర్ సింగ్ బిఆర్ఎస్, దర్శమోని రాజు కాంగ్రెస్, వెంకటేష్ బిజెపి, నేనావత్ రాజ్ కుమార్ ఏఐఎఫ్ బి, 7వ వార్డు కొప్పు నూరు ప్రవీణ్ కుమార్ కాంగ్రెస్, చౌల భాస్కర్ బిజెపి, సలేంద్రం రాజేశ్వర్ బిఆర్ఎస్, 8వ వార్డు జయప్రకాష్ నారాయణ్ కాంగ్రెస్, భిక్షపతి మల్చలం బిఆర్ఎస్, వాల్ దాస్ వర్ష ఇండిపెండెంట్, బిఎస్ సుధీర్ ఇండిపెండెంట్ పోటీ చేస్తున్నారు. 9వ వార్డు.. ప్యాట అశోక్ కుమార్ బిజెపి, గోదా మాధవులు కాంగ్రెస్, చేగూరు వేణుగోపాల్ బిఆర్ఎస్, 10వ వార్డు.. నడికూడ శ్రావణి కాంగ్రెస్, కొరమోని భాగ్యలక్ష్మి బిజెపి, సి.అఖిల బిఆర్ఎస్, 11వ వార్డు గుడిపల్లి వినోద కాంగ్రెస్, పిల్లి శారద బిఆర్ఎస్, 12వ వార్డు.. కలంకార్ దిలీప్ కుమార్ కాంగ్రెస్, కొండాపురం శ్రీహరి గౌడ్ బిజెపి, ఎమ్మెస్ నటరాజన్ బిఆర్ఎస్, అఖిల ప్రదీప్ ఇండిపెండెంట్, గంథ్రాతి మహేష్ ఇండిపెండెంట్ పోటీపడుతున్నారు.

13వ వార్డు.. కొండే లక్ష్మి బిఆర్ఎస్, జరీనా బేగం సిపిఎం, రిజ్వానా బేగం కాంగ్రెస్, 14వ వార్డు.. అందె మోహన్ కాంగ్రెస్, బి. నర్సింలు బిఆర్ఎస్, 15వ వార్డు.. పి. రాజేశ్వరి బిజెపి, బేగం కాంగ్రెస్, కొందుటి మహేశ్వరి బిఆర్ఎస్, జహీదా ఫరా ఇండిపెండెంట్, 17వ వార్డు .. జయలక్ష్మి బిఆర్ఎస్, పల్నాటి స్వప్న బిజెపి, వన్నాడ లావణ్య కాంగ్రెస్, 17వ వార్డు.. గడ్డం రేవతి బిజెపి, మహమ్మద్ గౌసియా బేగం బిఆర్ఎస్, నాజియా బేగం కాంగ్రెస్, గంగాపురి సుగుణ బిఆర్ఎస్, 18వ వార్డు.. ప్రేమలత బిఆర్ ఎస్, సంతోషి బాయ్ కాంగ్రెస్, 19వ వార్డు ఆఫ్రిన్ బేగం కాంగ్రెస్, అరిఫా బేగం బీఆర్ఎస్, గజ్జల మహేశ్వరి బిజెపి, విజయలక్ష్మి ఇండిపెండెంట్, 20వ వార్డు.. అందె సందీప్ బిజెపి, డాకన్నగారి మనీష్ కాంగ్రెస్, పిన్నమోని గోపాల్ బిఆర్ ఎస్, 21వ వార్డు.. క్యామ లక్ష్మీ ప్రసన్న బిజెపి, గోపాలపురం తెలుగు వసంత.. బిఆర్ఎస్, నాగమణి కాంగ్రెస్, 22వ వార్డు.. దిద్యాల శోభ కాంగ్రెస్, నడికుడ అనిత బిఆర్ఎస్, రాధిక ఇండిపెండెంట్, 23వ వార్డు.. అగునూరు బసవేశ్వర్ కాంగ్రెస్, పద్మ సాయిరాం బిజెపి, ఈగ వెంకట్రామ్ రెడ్డి బిఆర్ఎస్ బరిలో నిలిచారు.

24వ వార్డు.. అగ్గనూరు విశాల కాంగ్రెస్, కొండోజు వకుళా దేవి బిజెపి, జయంతి బిఆర్ఎస్, 25వ వార్డు.. నక్కల వెంకటేష్ గౌడ్ బిఆర్ఎస్, పెంటయ్య కాంగ్రెస్, మఠం రిషికేష్ బిజెపి, జంబుల నర్సింలు ఇండిపెండెంట్, 26వ వార్డు జామ మంజుల కాంగ్రెస్, పోలె అశ్విని బిజెపి, బుర్రి శివ బిఆర్ఎస్, ఎమ్మెస్ సంతోష్ కుమార్ ఇండిపెండెంట్, పలుగుట్ట శివప్రసాద్ ఇండిపెండెంట్, పానుగంటి రమేష్ ఇండిపెండెంట్, 27వ వార్డు మురళీమోహన్(అప్పి).. కాంగ్రెస్, మంగ విజయ్ కుమార్ బిజెపి, కె.శంకర్ బిఆర్ఎస్, 28వ వార్డు.. కాటం భాగ్యలక్ష్మి కాంగ్రెస్, లక్ష్మీ ప్రసన్న బిఆర్ఎస్ పోటీపడుతున్నారు.

## కేతిరెడ్డిపల్లిలో మహిళా న్యాయవాది హత్య

(మొదటి పేజీ తరువాయి)

గిఫ్టు డీడ్ చేయించుకున్నాడు. చేవెళ్ల కోర్టులో న్యాయవాదిగా ఉన్న స్వప్న తన అన్న చేసిన మోసంపై మొయినాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. గిఫ్ట్ డిడ్‌ని కూడా క్యాన్సిల్ చేయించి ఆమె తల్లులైన వెంకటమ్మ, మల్లమ్మల పిల్లల పేర్లకి మార్పించారు. ఈ నేపథ్యంలో బుధవారం ఉదయం వెంకటమ్మ పేరిట ఉన్న ఎకరం భూమి అమ్మేందుకు సర్వే చేయించి హద్దురాళ్లు పాతించేందుకు స్వప్న స్కూటీపై తల్లితో వెళ్ళింది. ఈ విషయం తెలుసుకున్న రాజు ఇద్దరు వ్యక్తులతో కలిసి పొలానికి చేరుకున్నాడు. తనకు తెలియకుండా పొలం ఎలా అమ్ముతావని చెల్లెలితో గొడవపడ్డాడు. మాట మాట పెరిగి పక్కనే ఉన్న రాయితో చెల్లెలి తలపై కొట్టి తన వెంట తెచ్చుకున్న కత్తితో స్వప్న గొంతు కోసి వెళ్లిపోయాడు. ఆస్పత్రికి తరలించే సమయానికే స్వప్న మరణించిందని వైద్యులు నిర్ధారించారు. నిందితులను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు. మృత దేహాన్ని ఉస్మానియా హాస్పిటల్‌కు పోస్టుమార్టం నిమిత్తం తరలించారు.

**పోలీసుల వైఫల్యమే న్యాయవాది హత్యకు కారణం....**

స్వప్న హత్యోదంతంపై చేవెళ్ల కోర్టు న్యాయవాదులు హైదరాబాద్ బీజాపూర్ రహదారిపై రాస్తారోకో చేసి నిరసన తెలిపారు. ఫ్యూచర్ సిటీ డిసిపి యోగేష్ గౌతమ్ కల్పించుకొని న్యాయవాదులతో మాట్లాడి దోషులను చట్టపరంగా శిక్షి స్తామని హామీ ఇవ్వడంతో వారు ధర్నాను విరమించారు. మొయినాబాద్ పోలీసుల నిరక్ష్యంతోనే ఈరోజు న్యాయవాదిని కోల్పోయామని ఈ హత్యకు కారణం పరోక్షంగా మొయినాబాద్ పోలీసులేనని కారణమని హైకోర్టు అడ్వకేట్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు రఘునాథ్ రెడ్డి, నల్లమాస కృష్ణ, చేవెళ్ల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు. బారాసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గత రోజుల క్రితం తనపై హత్య ప్రయత్నం జరుగుతుందని తాను స్కూటీపై వెళ్తుండగా డోజర్‌తో ఢీకొట్టారని, ప్రాణాలతో బయటపడ్డానని స్వప్న పోలీసులకు ఫిర్యాదు చేసినట్టు వారు వివరించారు. వారు పట్టించుకోకపోగా.. డోజర్‌తో ఆమెపై హత్యా ప్రయత్నానికి ఎవరు ప్రయత్నిస్తున్నారన్న విషయాన్ని ఇంతవరకు బయట పెట్టలేదన్నారు. ఒక న్యాయవాది ప్రాణహాని ఉందని పోలీసులకు ఫిర్యాదు చేసిన నిరక్ష్యంగా వ్యవహరించినందుకే ఈరోజు స్వప్న హత్యకు గురైందన్నారు. ప్రభుత్వం మొయినాబాద్ పోలీసులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల బారాసోసియేషన్ జనరల్ సెక్రెటరీ మహేష్ గౌడ్ సీనియర్ న్యాయవాదులు రవిశంకర్ గౌడ్ చంద్రశేఖర్ సురేందర్ గౌడ్ సందీప్ గణేష్ కిరణ్ వారితోపాటు మహిళా న్యాయవాదులు ఉన్నారు.

## ఇది బిజెపికి కీలక సమయం

(మొదటి పేజీ తరువాయి)

గ్రామాల్లో ఎంపీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ ఎల్లంపేట మున్సిపల్ ఎన్నికలు బిజెపికి సాధారణ రాజకీయ పోటీ కాదని, కాషాయ జెండాను ఎల్లంపేట గడ్డపై ఎగురవేయాల్సిన కీలక సమరమని అన్నారు. ఎన్నికల సమయంలో మాత్రమే కాకుండా నిత్యం ప్రజల మధ్య ఉండి వారి సమస్యల్లో భాగస్వాములయ్యే వారినే ప్రజలు నిజమైన నాయకులుగా గుర్తిస్తారని చెప్పారు. తెలంగాణలో అమలవుతున్న అనేక అభివృద్ధి పనులకు కేంద్ర ప్రభుత్వ నిధులే వస్తున్నాయని తెలిపారు. గ్రామాల్లో వెలిగే విద్యుత్ దీపాల నుండి పేదవాడి భోజనానికి అవసరమైన బియ్యం వరకు, అంగన్‌వాడి కేంద్రాలు, వైకుంఠదామాలు, రైతు వేదికలు, అమృత్ సిటీస్, వంటి పథకాలకు వస్తున్న వేల కోట్ల నిధులు కేంద్ర ప్రభుత్వమే అందిస్తున్నదని తెలిపారు. పేర్లు పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం క్రెడిట్ తీసుకుంటున్నదని, కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చే నిధులు, పథకాల గురించి ప్రజలకు వివరించాలని చెప్పారు. సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణ ప్రజలను అవమానించేలా వ్యాఖ్యలు చేయడం దిగజారుడుతనానికి నిదర్శనమని విమర్శించారు. మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి తాను గెలిచినా కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను పంచలేనని ఓడిపోయిన అభ్యర్థికి చెప్పడం విడ్డూరంగా ఉందని, ఆయన ప్రజలకు ఏమి సమాధానం చెబుతాడని ఎద్దేవా చేశారు. దేశాన్ని, రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే సామర్థ్యం భారతీయ జనతా పార్టీకే ఉందని అన్నారు. ఎన్నికల నిర్వహణలో పూర్తి స్థాయి సమన్వయం అత్యంత కీలకమని ఈ ఎన్నికల్లో కమలం పువ్వుకు ఓటు వేసి బీజేపీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నందారెడ్డి, నర్సింహారెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షుడు విక్రంరెడ్డి, ఎల్లంపేట మున్సిపల్ పార్టీ అధ్యక్షుడు శ్రీశైలం, మేడ్చల్ మున్సిపల్ అధ్యక్షురాలు శైలజా హరినాథ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మోహన్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు జగన్ గౌడ్, ఎన్నికల ఇంచార్జ్ సత్యపాల్‌రెడ్డి, మున్సిపల్ మహిళా అధ్యక్షురాలు పుష్పరెడ్డి, నాయకులు విశ్వశాంతి కొండల్‌రెడ్డి, వెంకటేష్, బాల్‌రాజ్, మల్లేష్, అనసూయ తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రేవంత్‌రెడ్డి మాటలు హాస్యాస్పదం

### -శాసన మండలి ప్రతిపక్ష నేత మధుసూదనా చారి

**వికారాబాద్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :** త్వరలో జరుగనున్న మున్సిపల్ ఎన్నికల్లో 90 శాతం కాంగ్రెస్ కైవసం చేసుకుంటుందని సీఎం రేవంత్‌రెడ్డి అన్న మాటలు హాస్యాస్పదంగా ఉన్నాయని శాసన మండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూధనా చారి అన్నారు. బుధవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ వారు ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి అమలు కాకపోగా, వారి ఆశలకు హద్దులు లేకుండా పోయిందని ఎద్దేవ చేశారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లు ఇస్తామని చెప్పి కనీసం పార్టీ పరంగా కూడా రిజర్వేషన్లు అమలు చేయలేదని, బీసీ లను మోసం చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని దుయ్యాబట్టారు. వ్యవసాయం దండగా అనే నానుడి నుంచి వ్యవసాయం పండగా అనే స్థాయికి తీసుకువచ్చిన ఘనత బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కే దక్కిందని గుర్తు చేశారు. అసెంబ్లీ స్పీకర్ నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెంది ఉంటుందని తాను భావించానని, ఇక్కడికి వచ్చి చూస్తే ఎక్కడి వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా వికారాబాద్ ప్రాంతం ఉందని అన్నారు. పదవులు మీద ఉన్న వ్యామోహం..నియోజకవర్గ అభివృద్ధిపై లేదని ఆయన మండిపడ్డారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఆనంద్ మాట్లాడుతూ, వికారాబాద్ ఉద్యమాల గడ్డ అని పేరు ఉందని, అలాంటి ఉద్యమాలతో సాదించుకున్న వికారాబాద్ జిల్లాను రద్దు చేసేందుకు కాంగ్రెస్ అగ్ర నేతలు కుట్రలు పన్నుతున్నారని, అలా చేస్తే మరో ఉద్యమాన్ని కాంగ్రెస్ వారు చవి చూస్తారని హెచ్చరించారు.



మాట్లాడుతున్న శాసన మండలి ప్రతిపక్ష నేత మధుసూదనచారి

జిల్లా జోలికి వస్తే వికారాబాద్ ప్రాంత వాసుల ప్రతాపం ఏమిటో కాంగ్రెస్ ప్రభుత్వం చూడాల్సి వస్తుందని అన్నారు. రాష్ట్రంలోనే అత్యున్నత పదవిలో ఉన్న స్పీకర్‌కు చైర్మన్ పదవి తక్కువ అయ్యిందా అన్నట్లుగా, స్పీకర్ ప్రసాద్‌కుమార్ కాంగ్రెస్ పార్టీలో దళితులే లేరన్నట్లుగా సొంత బిడ్డను మున్సిపల్ చైర్మన్ బరిలో దింపారని విమర్శించారు. ఒకే కుటుంబానికి చెందిన వారే అన్ని పదవులు అనుభవించాలా..కాంగ్రెస్ పార్టీలో దళితులు రాజకీయంగా ఎదగనివ్వరా అని ఆయన ప్రశ్నించారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గుణ పాఠం చెప్పేందుకు వికారాబాద్ పట్టణ ప్రజలు, ఇతర మున్సిపాలిటీలోని ప్రజలు సంసిద్దులై ఉన్నారని ఆయన ఉద్ఘాటించారు. ఈ సమావేశంలో టీఎస్‌ఈడబ్ల్యూ ఐడీసీ మాజీ చైర్మన్ నాగేందర్‌గౌడ్, బీసీ కమీషన్ మాజీ సభ్యులు శుభప్రద్‌పటేల్, పట్టణ అధ్యక్షులు గోపాల్, నాయకులు వేణుగోపాల్‌రెడ్డి, సుభాన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ డబ్బులు ఇస్తే తీసుకోండి

(మొదటి పేజీ తరువాయి)

కవితకు న్యాయం చేయని కెసిఆర్ కుటుంబం రాష్ట్రంకు ఏమి చేస్తారని ఆయన ఎద్దేవా చేశారు. మున్సిపాల్టీల్లో శాశ్వతంగ ఉన్న సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు చేపడుతుందని ఆయన అన్నారు. ..బుధవారం మేడ్చల్ జిల్లాలోని మూడుచింతలపల్లి, అలియాబాద్ మున్సిపాల్టీల్లో ఎన్నికల ప్రచారంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి వచ్చిన మంత్రికి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎన్నికల కార్నర్ మీటింగ్ సభలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ మూడు మున్సిపాల్టీల్లో కాంగ్రెస్ జెండా ఎగరాలని, కౌన్సిలర్లను, చైర్మన్‌లను గెలిపించాలని, ప్రాంతాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత దశలవారీగ సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత విద్యుత్, సన్నబియ్యం పంపిణీ, పలు సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుందన్నారు. కాంగ్రెస్ పేదల ప్రభుత్వమని, ఇదీ పేదోళ్ల ఎన్నికలని కాంగ్రెస్‌ను గెలిపిస్తే మంచి భవిషత్ ఉంటుందని అన్నారు. తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ సోనియాగాంధీ అని, మాజీ సిఎం కెసిఆర్ తెలంగాణ జాతిపిత అనటం సిగ్గుచేటని ఆయన విమర్శించారు. తెలంగాణ ఉద్యమకారుల ఆత్మబలిదానాలతో ప్రత్యేక రాష్ట్రం వచ్చిందని, కెసిఆర్ కుటుంబంతో రాలేదని ఆయన ఎద్దేవా చేశారు. మూడుచింతలపల్లి మండలానికి మాజీ సిఎం కెసిఆర్ దత్తత తీసుకుని దీర్ఘకాలంగ ఉన్న సమస్యలను కూడ తీర్చలేదన్నారు. లక్ష్మాపూర్ భూసమస్యలు పరిష్కారం, గ్రామ నక్షా ఏర్పాటుకు, రెండు మున్సిపాల్టీలను కంజర్వేషన్ జోన్‌ల విషయంపై సిఎం రేవంత్‌రెడ్డితో చర్చిస్తామన్నారు. మూడుచింతలపల్లి, ఉద్దెమర్రి గ్రామాల బ్రిడ్జిల నిర్మాణం కోసం కృషి చేస్తామని అన్నారు. మాజీ సిఎం కెసిఆర్ ఫామ్‌హౌజ్ కోసం నాలుగు రూట్లలో రోడ్లు వేసుకున్నారని, సమస్యలు మాత్రం పరిష్కరించలేదని ఆయన విమర్శించారు. పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందని, వడ్డీలు చెల్లించాల్సి వస్తుందని, పదేళ్లలో పేదలకు రేషన్‌కార్డు ఇవ్వలేదని, ఇండ్లు ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాతనే కొత్త రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వటం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి కూడ అభివృద్ధి కోసం పట్టించుకోవటం లేదని విమర్శించారు. పాలు,పూలు అమ్మినా అంటే, యూనివర్సిటీలు పెట్టినా అంటే అభివృద్ధి చేసినట్లా అని మంత్రి కోమటిరెడ్డి ఎద్దేవా చేశారు. అలియాబాద్, మూడుచింతలపల్లి మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని చైర్మన్లతో అభివృద్ధి పనులకు సిఎం రేవంత్‌రెడ్డితో ముహూర్తం చేయిస్తానని చైర్మన్లుగా గెలిచాక జైత్రయాత్ర నిర్వహిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఈ మున్సిపల్ ఎన్నికల్లో అలియాబాద్ మున్సిపల్ కాంగ్రెస్ చైర్మన్ అభ్యర్థి,కౌన్సిలర్ అభ్యర్థి కె.శిరీషకృష్ణారెడ్డిని, పార్టీకౌన్సిలర్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను మంత్రి కోరారు. ప్రతి మున్సిపాల్టీకి రూ.15కోట్ల చొప్పున అభివృద్ధి పనులకు శ్రీకారం జరిగిందని, అలియాబాద్‌లో ప్రధాన సమస్యగా ఉన్న మురికికాలువ డ్రైనేజీ నిర్మాణం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం 4కోట్ల రూపాయలు ప్రభుత్వం మంజూరు చేసి శంకుస్థాపనలు ఇప్పటికే చేసుకోవటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ ఛీఫ్‌విప్ పి.మహేందర్‌రెడ్డి, మేడ్చల్ జిల్లా డిసిసి అధ్యక్షులు వజ్రేశ్‌యాదవ్, మాజీ ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఎస్.హరివర్ధన్‌రెడ్డి, నక్క ప్రభాకర్‌గౌడ్, పి.మహిపాల్‌రెడ్డి, మేడ్చల్ ఎఎంసి చైర్మన్ బి.నర్సింలుయాదవ్, జిల్లా ఆర్టీఏ మెంబర్ బి.జైపాల్‌రెడ్డి, రాష్ట్ర హాజ్‌కమిటీ మెంబర్ ఎండి ముజీబుద్దీన్, ఏ బ్లాక్, బి బ్లాక్‌ల కాంగ్రెస్ అధ్యక్షులు జి.వేణుగోపాల్‌రెడ్డి, మహేశ్‌గౌడ్, అలియాబాద్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు తుంకి రమేశ్, మూడుచింతలపల్లి మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు దోసకాయల వెంకటేశ, ఆయా మున్సిపాల్టీల కాంగ్రెస్ చైర్మన్ అభ్యర్థులు కంటం శిరీషకృష్ణారెడ్డి, జెర్రిపోతుల నర్సింలు, పలు వార్డుల కాంగ్రెస్ అభ్యర్థులు, కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సమక్షంలో నారాయణపూర్ గ్రామ మాజీ సర్పంచు రాంచందర్ బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయనతో పాటు బిఆర్ఎస్ నాయకులు మహిపాల్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. మూడుచింతలపల్లి మున్సిపాల్టీలో బిఆర్ఎస్ పార్టీకి షాక్ ప్రారంభం అయిందని కాంగ్రెస్ పార్టీ నాయకులు పేర్కొన్నారు.

## హిందుస్థాన్ ఫ్యాక్టరీ గోదాములో అగ్ని ప్రమాదం

**నందిగామ, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** నందిగామ మండల కేంద్రంలో ఉన్న హిందుస్థాన్ లివర్ లిమిటెడ్ గోదాము పరిసరాల్లో బుధవారం సాయంత్రం ప్రమాదవశాత్తు స్క్రాప్ తగలబడి మంటలు ఆకాశానికి ఎగసి పడడంతో చుట్టుపక్కల వారు భయాందోళనకు గురయ్యారు. ఎగిసి పడిన మంటల దట్టమైన పొగతో సమీపంలో ఉన్న అంకిరెడ్డి గూడ గ్రామ ప్రజలు, చుట్టుపక్కల ప్రాంతాలన్నీ పొగతో నిండిపోవడంతో జనం భయాందోళనకు గురై ఉక్కిరిబిక్కిరి అయ్యారు. దట్టమైన పొగలు వ్యాపించడంతో సమాచారం తెలిసిన నందిగామ సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ యుద్ధ ప్రాతిపదికన అగ్నిమాపక దళ యంత్రాల చేత మంటలను అదుపు చేసే చర్యలు తీసుకున్నారు. ఈ ప్రమాదంలో ఎవరికి ఎలాంటి ప్రమాదం సంభవించలేదని చెబుతున్నారు. ఈ సంఘటన విషయంపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. నందిగామ పరిశ్రమక ప్రాంతంలో కొందరు పరిశ్రమల యజమానులు నిబంధనలకు తిలోదకాలిచ్చి, ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారనే ఆరోపణల్లో వినిపిస్తున్నాయి.

## అవినీతి లేని పార్టీకి ఆకర్షితులవుతున్నారు

### షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**షాద్‌నగర్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :** అవినీతి అక్రమాలకు తావు లేకుండా పరిపాలిస్తున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి ఎంతోమంది ఆకర్షితులవుతున్నారని మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి సుజీవన్ రావడం ఎంతో సంతోషంగా ఉందని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు. బుధవారం మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన మీడియాతో మాట్లాడుతున్న సందర్భంగా సుజీవన్ ప్రస్తావన చేశారు. మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, ఎంపీపీ శివశంకర్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సయ్యద్ సాదిక్, పట్టణ నాయకుడు చెంది తిరుపతిరెడ్డి, మాజీ ఎంపిపి వన్నాడ ప్రకాష్ గౌడ్ తదితరుల సమక్షంలో సుజీవన్ ను పార్టీలోకి చేరుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. సుజీవన్ రాకతో పట్టణంలోని 16, 17, 18 వార్డులపై ప్రభావం ఉంటుందని పేర్కొన్నారు. సుజీవన్ చిరకాల మిత్రుడని ఎల్లవేళలా రాజకీయాల్లో రాణిస్తూ తనకంటూ ఒక ప్రత్యేకతను చాటుకున్నారని అలాంటి వ్యక్తి తన పార్టీలోకి రావడం ఆనందంగా ఉందని అన్నారు. ఎన్నికల తర్వాత పార్టీ మరింత బలోపేతం అవుతుందని వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు. పెద్ద ఎత్తున సుజీవన్ ఆధ్వర్యంలో చేరికలు ఉంటాయని స్పష్టం చేశారు. సుజీవన్ పార్టీ అలంకరీటం కోసం కృషిచేసిన తిరుపతిరెడ్డి ప్రకాష్ గౌడ్ లకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. శంకరన్న ప్రతాప్ అన్నల అభివృద్ధి చూసి వచ్చా సుజీవన్‌ఎమ్మెల్యే శంకర్ మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డిల అభివృద్ధి చూసి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల పట్ల ఆకర్షితుడయ్యానని సుజీవన్ తెలిపారు. పార్టీలో చేరడం ఆనందంగా ఉందని ఈ ఎన్నికల్లో తనపై పెట్టిన బాధ్యతలను సక్రమంగా నెరవేరుస్తానని అన్నారు.



బిజెపిలో చేరిన నాగేందర్‌రెడ్డికి కండువా కప్పుతున్న విక్రంరెడ్డి

## నాయకుల అహంకారమే బిఆర్ఎస్ పతనానికి కారణం

**మేడ్చల్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :** ఎల్లంపేట మున్సిపాలిటీలో బిఆర్ఎస్‌కు గట్టి షాక్ తగిలింది. మున్సిపల్ పరిధిలోని సోమారం గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షుడు ఆరేండ్లుగా కొనసాగిన రణమల్ల నాగేందర్‌రెడ్డి 20 మందితో కలిసి బీజేపీ పార్టీ రాష్ట్ర నాయకుడు విక్రంరెడ్డి సమక్ష్యంలో బీజేపీ తీర్థం పుచ్చుకున్నాడు. ఈ సందర్భంగా ఆయనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన విక్రంరెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే మల్లారెడ్డి లాంటి నాయకుల ఆహంకార వైఫల్యాలే బీఆర్ఎస్ పార్టీ పతనానికి కారణమౌతున్నాయని, కష్టపడే నాయకులు, కార్యకర్తలకు ఆ పార్టీలో విలువ లేకుండా పోయిందని అన్నారు. ప్రజలు స్పష్టంగా మార్పు కోరుకుంటున్నారని, ఈ మున్సిపల్ ఎన్నికల్లో కాషాయజెండా ఎగురవేయడం ఖాయమని, కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి బీజేపీని గెలిపించాలని ఆయన కోరారు. అనంతరం నాగేందర్‌రెడ్డి మాట్లాడుతూ పార్టీ పటిష్ట కోసం అహర్నిశలు పని చేస్తే తమకు గుర్తింపు లేకుండా పోయిందని, సర్పంచ్ ఎన్నికలతో పాటు ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికల్లో పోరాటం చేసినా ఎలాంటి గౌరవం లేకుండా పోయిందని ఆరోపించారు. మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ కౌన్సిలర్ గెలుపు కోసం పాటుపడుతానని అన్నారు.

## పాతకక్షల నేపథ్యంలో హత్య

(మొదటి పేజీ తరువాయి)

కొడుకు రాజేష్‌ల ను రిమాండ్‌కు తరలించారు. అక్టోబర్‌లో బెయిల్‌పై బయటకు వచ్చిన శంకర్ నాయక్, గ్రామానికి వెళ్లకుండా తాండూర్ సమీపంలోని అంతారం వద్ద నివాసం ఉంటున్నాడు. కాగా, బుధవారం పెన్షన్ డబ్బులు తీసుకునేందుకు శంకర్ నాయక్ ధారూర్ మండల కేంద్రానికి వచ్చాడు. పెన్షన్ తీసుకుని తిరిగి బస్టాండ్‌కు వెళ్తుండగా, తండ్రి మరణానికి ప్రతీకారం తీర్చుకోవాలని కాపుకాసిన మోహన్ కుమారుడు సాయి కుమార్, శంకర్ నాయక్ పై వె నుక నుంచి కత్తితో దాడి చేసి గొంతు కోశాడు. ఈ దాడిలో శంకర్ నాయక్ అక్కడికక్కడే ప్రాణాలు విడిచాడు. సమాచారం అందుకున్న వికారాబాద్ డీఎస్పీ శ్రీనివాసరెడ్డి, సీఐ రఘురాం సంఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు. క్లూస్ టీం తో ఆధారాలు సేకరించగా, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వికారాబాద్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. నిందితుడు సాయికుమార్ ప్రస్తుతం పోలీసుల అదుపులో ఉన్నాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఒక చిన్న కోడి పంచాయితీ విషయంలో మొదలైన వివాదం, రెండు కుటుంబాల్లో తీరని శోకాన్ని నింపడం బాధాకరమని పలువురు స్థానికులు పేర్కొంటున్నారు.

## ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలి

(మొదటి పేజీ తరువాయి)

అభ్యర్థులు ఖర్చు చేస్తున్న వివరాల సమర్పణ తదితర అంశాలపై చేపడుతున్న అవగాహన కార్యక్రమంలో జిల్లా ఎన్నికల పరిశీలకులు జి.రవి పాల్గొని పలు సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికల్లో వివిధ రాజకీయ పార్టీలు, స్వతంత్ర అభ్యర్థులు ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో ఎన్నికల బరిలోకి దిగారని, ప్రతి ఒక్కరు స్నేహపూర్వకంగా ఎన్నికల నిర్వహించుకునేలా అందరి సహకారం అవసరం అన్నారు. అభ్యర్థులు సమావేశాలు, ర్యాలీలు నిర్వహించుకునేందుకు అదేవిధంగా మైకుల వినియోగానికి కూడా ముందస్తుగానే అనుమతులు పొందాలని ఆయన అభ్యర్థులకు సూచించారు. ప్రార్థన స్థలాల్లో ప్రచారం చేయకూడదని, వ్యక్తిత్వాన్ని అవమానపరిచే విధంగా ప్రచారాలు నిర్వహించకూడదని ఆయన అభ్యర్థులకు సూచించారు. రాజకీయ పార్టీలతోపాటు స్వతంత్రంగా పోటీచేసే అభ్యర్థులకు కూడా అన్ని నిబంధనల ం వర్తిస్తాయని ఆయన స్పష్టం చేశారు. ప్రతి వార్డులో ఓటర్లందరికి బూతు స్థాయి అధికారుల ద్వారా ఓటర్ స్లిప్పులు పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. పోలింగ్ కేంద్రాలకు ఓటర్లు వెళ్లే క్రమంలో ఎన్నికల కమిషన్ నిర్దేశించిన 17 గుర్తింపు కార్డుల్లో ఏదేని ఒక కార్డు ను పోలింగ్ కేంద్రాలకు తీసుకువచ్చేలా అభ్యర్థులు ప్రచార కార్యక్రమంలో భాగంగా ఓటర్లకు తెలియజేయాలని ఆయన తెలిపారు. పోలింగ్ కు 48 గంటల ముందుగానే ప్రచారాలు పూర్తి చేసుకోవాలని ఆయన అభ్యర్థులకు సూచించారు. ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు ఎన్నికలు పూర్తి అయిన 45 రోజుల లోపు ఎన్నికల్లో ఖర్చు చేసిన పూర్తి వివరాల ం సమర్పించాలని, లేనిపక్షంలో గెలిచిన అభ్యర్థుల ఎన్నిక ం రద్దు చేయడం జరుగుతుందనే విషయాన్ని అభ్యర్థులు గుర్తించాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్, ఎన్నికల వ్యయ పరిశీలకులు రమేష్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ విక్రం సింహారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్నికల ఖర్చు లెక్కలలో పారదర్శకత పాటించండి

(మొదటి పేజీ తరువాయి)

ఖర్చుల పరిమితులు, ఖాతాల నిర్వాహణ, నివేదికల సమర్పణ వంటి అంశాలపై ఎన్నికల నియమావళిని పాటించాలని వారు సూచించారు. ఖర్చుల లెక్కల్లో పారదర్శకత పాటించాల్సిన అవసరాన్ని అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆడిటర్ వెంకటేశం, శామీర్‌పేట మండల డిప్యూటీ తహసీల్దార్ సంయుక్త, మున్సిపల్ సంబంధిత అధికారులు, రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, పోటీ చేస్తున్న అభ్యర్థులు పాల్గొన్నారు. అలియాబాద్ మున్సిపాల్టీ పరిధిలో ఉన్న 20వార్డులలో మున్సిపల్ ఎన్నికల్లో 83మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి, జనసేన, సిపిఐఎం, ఇండిపెండెంట్లు పోటీలో ఉన్నారు.

## అభివృద్ధి చేశాం.. ఆశీర్వదించండి

**షాద్‌నగర్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :** ఇచ్చిన మాట ప్రకారం రూ.2 కోట్లతో మాజీ కౌన్సిలర్ సర్వర్ పాషా వార్డులో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాం.. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేపడతాం.. మా కాంగ్రెస్ నాయకుడు, మాజీ కౌన్సిలర్ సర్వర్ పాషా సతీమణి నాజియా బేగంను భారీ మెజారిటీతో గెలిపించండి.. అని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ 17వ వార్డు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వార్డులో మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సయ్యద్ సాదిక్, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, సీనియర్ నేత సుదర్శన్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డిలతో కలిసి ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వార్డులో ఇబ్రహీం ఇంటి నుంచి హాజీ ఇంటి వరకు రూ. 5 లక్షలతో రహదారి, అదేవిధంగా యమ్మీ బేకరీ నుంచి కాలేజీ రోడ్డు వరకు రూ. పది లక్షలతో సిసి రోడ్డు, హనుమంతు రాజ్ ఇంటి నుంచి అంజమ్మ ఇంటిదాకా రూ. 5 లక్షలతో మరో సిసి రోడ్డు, కమ్మరి కృష్ణయ్య ఇంటి నుంచి హబీబ్ ఖాన్ ఇంటి మీదుగా ,ఎస్టీ హాస్టల్ నుంచి అడివయ్య ఇంటి వరకు, మసీదు నుంచి కలమ్మ ఇంటి వరకు, శివకుమార్ ఇంటి నుంచి యాదయ్య ఇంటి వరకు, యాదయ్య ఇంటి నుంచి పాలమాకుల చెన్నయ్య ఇంటి వరకు, ఉస్మాన్ భాయ్ ఇంటి నుంచి కల్లు కాంపౌండ్ వరకు, షఫీ ఖాన్ ఇంటి నుంచి కొమరేష్ ఇంటి వరకు, హనుమంతరావు ఇంటి నుంచి గల్ల మల్లేష్ ఇంటి వరకు, అలీ ఇంటి నుంచి జాఫర్ బాయ్ ఇంటి వరకు రూ.75.77 లక్షలతో రహదారులు వేయించామని గుర్తు చేశారు. పట్టణంలోని రామ్ మందిర్ నుంచి సిద్దాపూర్ డాక్టర్ ఇంటి వరకు రూ. పదిలక్షలతో రహదారి మున్సిపల్ నిధులతో వేయించామన్నారు. నెహ్రూ నగర్ కాలనీ, సంజీవ్ నగర్ కాలనీ, రాజప్ప కాలనీలలో రూ. 50 లక్షలతో రహదారుల నిర్మాణం జరిగిందని పూర్తి చేశారు. మరిన్ని పనులు ప్రతిపాదనల దశలో ఉన్నాయని, ఎన్నికలు పూర్తికాగానే పనులు పూర్తి చేస్తామని వివరించారు. ఈ విడత కౌన్సిలర్లలో 28 వార్డులకు గాను ఐదు వార్డులు మైనారిటీలకే కేటాయించామని అన్నారు.



పాఠశాల పరిసరాలను పరిశీలిస్తున్న సర్పంచ్

## పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తాం

**సర్పంచ్ నరసింహులు యాదవ్**

**కుల్కచర్ల, ఫిబ్రవరి4, ప్రభాత వార్త:** పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తామని సర్పంచ్ నరసిహుంలు యాదవ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని రాంరెడ్డిపల్లి గ్రామంలో ప్రథమిక పాఠశాలల్లో కిచెన్ గార్డెన్, తరగతి గదులు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నరసింహులు యాదవ్ మాట్లాడుతూ. .విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని సూచించారు. పాఠశాలఅభివృద్ధికి కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లక్ష్మయ్య గౌడ్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

**నేడు ఘట్‌కేసర్ ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ ( నారపల్లి )లో**

## సీజ్ చేసిన వాహనాల వేలం పాట

**ఘట్‌కేసర్ రూరల్, ఫిబ్రవరి 4, ప్రభాత వార్త:** ఘట్‌కేసర్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఈ నెల 5వ తేదిన సీజ్ చేయబడిన నాలుగు మోటార్‌వాహనాలను వేలం వేస్తున్నట్లు సిఐ జూపల్లి రవి బుధవారం నాడొక ప్రకటనలో తెలిపారు. పోచారం డివిజన్ పరిధి నారపల్లిలో గల ఘట్‌కేసర్ ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఈ నెల 5 వ తేది ఉదయం 11 గంటలకు పోలీసులు సీజ్‌చేసిన నాలుగు వాహనాలను వేలం వేస్తున్నామని తెలిపారు. ఆసక్తి కల్గిన వారు వేలం పాటలో పాల్గొని వాహనాలను దక్కించుకోవాలని ఎక్సైజ్ సిఐ జూపల్లి రవి కోరారు.



ర్యాలీకి బయలు దేరిన బిజెపి నేతలు

## రాష్ట్రంలో వచ్చేది బిజెపి ప్రభుత్వమే

**జిల్లా కన్వీనర్ కరణం ప్రహ్లాద్ రావు**

**కుల్కచర్ల, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:** రానున్న ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వమే వస్తుందని జిల్లా కన్వీనర్ కరణం ప్రహ్లాద్ రావు పేర్కొన్నారు. బుధవారం బిజెపి జాతీయ అధ్యక్షులు నితిన్ నబిన్ పిలుపు మేరకు మహబూబ్‌నగర్‌లో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలికి కుల్కచర్ల మండల అధ్యక్షులు గుడాల వెంకటేష్ ఆధ్వర్యంలో బిజెపి నేతలు భారీ ఎత్తున్న బయలు దేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మున్సిపల్ ఎన్నికలో భాగంగా బిజెపి జాతీయ అధ్యక్షులు నితిన్ నబిన్ తొలిసారి రావడంతో అయా మండలాల నుంచి పెద్దఎత్తున కార్యకర్తలు పాల్గొని స్వాగతం పలికామన్నారు. మున్సిపల్ ఎన్నికలో భారీ ఎత్తున్న బిజెపి అభ్యర్థులే విజయం సాధిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు శరత్ కుమార్ రెడ్డి, ఉప సర్పంచ్ విజయ్ కుమార్, హరికృష్ణ, జిల్లా కార్యవర్గ సభ్యులు మహిపాల్, జానకిరామ్ చౌహాన్, రాంచద్రయ్య, వినోద్ పాల్గొన్నారు.

## మొక్కులు తీర్చే దేవుడు శివుడు



పూజా కార్యక్రమంలో పాల్గొన్న శివస్వాములు, భక్తులు

**జిల్లెడు చౌదరిగూడ, ఫిబ్రవరి 04, (ప్రభాతవార్త):** భక్తులు కోరిన మొక్కులు తీర్చే దేవుడు శివుడు అని గురుస్వామి కమ్మరి భూపాచారి అన్నారు. బుదవారం జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంలో ద్వాదశ జ్యోతిర్లింగ మహపడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గురుస్వామి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజ కార్యక్రమంలో శివస్వాములు పాల్గొని భజనలు, భక్తి పాటలు పాడారు. శివనామస్మరణతో ధ్యానించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శివస్వాములు, భక్తులు, గ్రామస్తులు తదితరులు పాలొన్నారు.

### దశదినకర్మ లో పాల్గొన్న మాజీ ఎంపిపి



**తలకొండపల్లి ఫిబ్రవరి4, ప్రభాత వార్త:** తలకొండపల్లి మండల పరిధిలోని చీపునుంతల గ్రామంలో గ్రామ మాజీ ఉపసర్పంచ్ ఎర్ర నరోత్తం రెడ్డి తండ్రి నర్సి రెడ్డి జనవరి 23న మృతి చెందారు. బుధవారం నాడు దశదిన కార్యక్రమాన్ని చీపునుంతల గ్రామంలో నిర్వహించడంతో ఆయన చిత్రపటానికి పూలమాలు చేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో తలకొండపల్లి మాజీ ఎంపిపి సిఎం శ్రీనివాస్ యాదవ్, సర్పంచులు నిర్వహించడంతో హాజరు కావడం మాజీ సర్పంచులు విజయకుమార్ రెడ్డి, జోతయ్య , నరకం రెడ్డి వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ పరికరాలను సద్వినియోగం చేసుకోవాలి

**...ఎఈఓ చంద్రకళ**

**పెద్దేముల్, పిబ్రవరి 4, ప్రభాతవార్త:** సబ్సిడీపై అందించే వ్యవసాయ పరికరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మంబాపూర్ ఎఈఓ చంద్రకళ ఒకప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎఈఓ చంద్రకళ మాట్లాడుతూ వ్యవసాయశాఖ అధ్వర్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఎస్ఎంయంఏయంపథకం కింద వ్యవసాయ పరికరాలను సబ్సిడిపై ఇవ్వనున్నట్లు తెలిపారు.

ఈ పథకం కింద బ్యాటరి స్ప్రేయర్లు, పవర్ స్ప్రేయర్లు, రోటోవేటర్లు, సీడ్ డ్రిల్, ఎంబి నాగలి, పవర్ టిల్లర్, స్ట్రా బెయిలర్, బ్రష్ కట్టర్, కేజ్ వీల్స్ వంటి వ్యవసాయ పరికరాలు 40-50 శాతము సబ్సిడిపై అందజేయనున్నట్లు చెప్పారు. రైతులు (పురుషులకు) 40శాతము, రైతులు (మహిళలకు) 50 శాతము సబ్సిడి, ఎస్సి, ఎస్టి రైతులకు 50 శాతము సబ్సిడి ఇవ్వనున్నట్లు తెలిపారు. 1-2 ఎకరాలు భూమి కలిగి ఆసక్తి కల రైతులు పట్టా పాసుబుక్, ఆదార్‌కార్డు, సాయిల్ హెల్‌కార్డు, ట్రాక్టర్ ఆర్‌సి, లైసెన్సు, 4 పాస్‌పోర్ట్ సైజ్ పోటోలు, బ్యాంకుపాస్ బుక్, దరఖాస్తు ఫారమ్‌తో పాటు అన్ని జిరాక్స్‌లు జతపరిచి సంబందిత ఏఈఓ లేదా మండల వ్యవసాయశాఖ కార్యాలయంలో అందజేయాలని అన్నారు.

# మార్నింగ్ వాక్‌లో ఎమ్మెల్యే మనోహరన్న..!

**-- ప్రజా సమస్యలపై ఆరా**

**తాండూరు, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :** వికారాబాద్ జిల్లా తాండూరులో ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. బుధవారం పట్టణంలో మార్నింగ్ వాక్ చేశారు. ముందుగా పట్టణంలోని విలియమూన్ మైదానం వద్దకు చేరుకొని వాకర్స్‌తో మాట్లాడారు. అనంతరం పట్టణంలోని పలువార్డులలో సందడి చేశారు. మున్సిపల్ నుండి చెత్త సేకరిస్తున్న ట్రాక్టలనుఆపి వారితో మాట్లాడారు. పట్టణంలో చెత్తసేకరణ ఎలా జరుగు తుందంటూ ఆరా తీశారు. మురుగు కాల్వల పరిశుభ్రత, నిర్వహణ సక్రమంగా జరుగుతుందా లేదా అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా పట్టణంలోని వార్డులలో ప్రజలతో మాట్లాడి వార్డు సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. వార్డులలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, ఇబ్బందులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మున్సిపల్ ఎన్నికల తరువాత పట్టణంలోని అన్ని వార్డులలో సమస్యల పరిష్కారంపై దృష్టి సారిస్తామని తెలిపారు. తాండూరు పట్టణాన్ని సమస్యలు లేని పట్టణంగా మారుస్తామని భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట డిసిసి అధ్యక్షులు ధారాసింగ్,



మార్నింగ్ వాక్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

మార్కెట్ కమిటి చైర్మన్ బాల్‌రెడ్డి, మాజీ డిపిసి సభ్యులు పట్లోళ్ల నర్సింలు, మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్‌రెడ్డి, టిజెఎస్ కన్వీనర్ సోమశేఖర్, పట్టణ అధ్యక్షులు హబీబ్ లాల తదితరులు ఉన్నారు.

# రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎంపిక



విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

**కుల్కచర్ల, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** మండలంలోని ముజాహిద్‌పూర్ మాడల్ స్కూల్ చెందిన విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటిలకు ఎంపికైనట్లు మాడల్ స్కూల్ ప్రిన్సిపాల్ జ్యోతిఎఫ్‌సిబా, వ్యాయామ ఉపాధ్యాయుడు కృష్ణ రెడ్డి తెలిపారు. హైదరాబాద్‌లోని సరూర్‌నగార్ స్టేడియంలో జరిగిన సబ్ జూనియర్ వాలీబాల్ క్రీడలో విద్యార్థులు అభిరామ్, బృహదీశ్వర్ ఎంపికైనట్లు తెలిపారు. నిజామాబాద్‌లో ఈ నెల5వ తేది నుండి 6 వ తేది వరకు జరుగుతున్న పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు.

# హెచ్‌బిఎల్ కార్మికులకు న్యాయం చేయాలి



.హెచ్‌బిఎల్ కార్మికులు ధర్నాలో పాల్గొన్న దృశ్యం

**..జిల్లా సిఐటియు కార్యదర్శి ఎర్ర అశోక్**

**..వేతనాలు పెంచాలి..సౌకర్యాలు కల్పించాలి**

**శామీర్‌పేట, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** హెచ్‌బిఎల్ కార్మికులకు యాజమాన్యం న్యాయం చేయాలని, వేతనాలు పెంచాలని, సౌకర్యాలు కల్పించాలని మేడ్చల్ జిల్లా సిఐటియు కార్యదర్శి ఎర్రోళ్ల అశోక్ డిమాండ్ చేశారు. బుధవారం శామీర్‌పేట మండల పరిధిలోని లాల్‌గడిమలక్‌పేట్ గ్రామ పరిధిలో ఉన్న



కార్మికుల ధర్నా చేస్తున్నందున మద్దతు పలికిన జిల్లా సిఐటియు కార్యదర్శి ఎ.అశోక్,పాల్గొన్న కార్మిక నాయకులు, కార్మికులు

హెచ్‌బిఎల్ కాంపెనీ వద్ద కార్మికులు ఆందోళన ధర్నా కొనసాగిస్తున్నారు. జిల్లా సిఐటియు కార్యదర్శి ఎ.అశోక్ పాల్గొని వారికి మద్దతు పలికారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ సుమారు 2500మంది వరకు కార్మికులు పనిచేస్తున్నారని, గత 20సంవత్సరాల నుంచి కూడ పని చేస్తున్న కార్మికులు ఉన్నారని అన్నారు. వెంటనే యాజమాన్యం స్పందించి వేతనాలు పెంచాలని, బోనస్‌లు అమలు చేయాలని, చట్ట ప్రకారం డబుల్ ఓటి ఇవ్వాలని, క్యాంటీన్లలో సౌకర్యాలు కల్పించాలని, వేధింపులను అరికట్టాలని, ప్రతి నెల పేస్లిపులు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. యాజమాన్యం స్పందించి వెంటనే కార్మికుల సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులతో పాటు పలువురు సిఐటియు నాయకులు కిష్టప్ప, తదితరులు పాల్గొన్నారు.

# కోర్టు భవన నిర్మాణ తీర్మాన ప్రతిని న్యాయమూర్తికి అందజేత

**బార్ అసోసియేషన్ సభ్యులు**

**వికారాబాద్, ఫిబ్రవరి 04, ప్రభాతవార్త :** జిల్లా కోర్టు నతన భవన నిర్మాణానికి మేకల గండి స్థలం కొరకై బార్ అసోసియేషన్ తీర్మానం కాపీని బుధవారంజిల్లా న్యాయవాదుల సంఘం అధ్యక్షులు నూలి బసవరాజ్ పటేల్ ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లా యూనిట్ పోర్ట్‌ఫోలియో జడ్జి నామవరపు రాజేశ్వరరావు అందజేశారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు జీపీ పరిశ్రమల విభాగం ఆకుల అనంతసేన్ రెడ్డి, జిల్లా జిపి కె.శ్రీనివాస్ రావు, భారసోసియేషన్ జనరల్ సెక్రెటరీ పోలీస్ వెంకట్ రెడ్డి, సీనియర్ న్యాయవాదులు కమల్ రెడ్డి, చౌదరి యాదవరెడ్డి, గోవర్ధన్ రెడ్డి, జాయింట్ సెక్రెటరీ పిల్లికండ్ల ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



కోర్టు భవన తీర్మాన కాపీని అందజేస్తున్న బార్ అసోసియేషన్ సభ్యులు

# నేరాల నియంతణకు సిసి కెమెరాలు ఎంతో ఉపయోగం

**..పెద్దేముల్ ఎస్ఐ శంకర్**



మాట్లాడుతున్న ఎస్ఐ శంకర్

**పెద్దేముల్, పిబ్రవరి 4, ప్రభాతవార్త:** నేరాల నియంత్రణకు సిసి కెమెరాలు ఎంతో ఉపయోగకరమని పెద్దేముల్ ఎస్ఐ శంకర్ అన్నారు. గురువారం పెద్దేముల్‌మండలంలోని హన్మాపూర్‌లో సర్పంచ్, గ్రామస్థుల సహకారంతో 12 సిసి కెమెరాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ శంకర్ మాట్లాడుతూ ఒక్కసిసి కెమెరా వందమంది పోలీసులతో సమానమని అన్నారు. సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే దోపిడి, దొంగతనాలు జరిగేందుకు అస్కారం ఉండదని అన్నారు. ఒకవేళ జరిగిన సిసి కెమెరాల సహాయంతో సులువుగా గుర్తించేందుకు వీలుంటుందని అన్నారు. అందుకు ప్రతి గ్రామంలో సిసి కెమెరాలు తప్పనిసరి ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

**సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం అభినందనీయం**

**...సర్పంచ్ హేమలత లాల్‌రెడ్డి**

పెద్దేముల్, పిబ్రవరి 4, ప్రభాతవార్త: గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమని సర్పంచ్ హెమలత లాల్‌రెడ్డి అన్నారు.



మాట్లాడుతున్న సర్పంచ్ హేమలత

బుదవారంపెద్దేముల్ ఎస్ఐ శంకర్ ప్రోద్భలంతో సర్పంచ్, గ్రామస్థుల సహకారంతో మండలంలోని గాజీపూర్‌లో 12 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ హెమలత మాట్లాడుతూ సీసీ కెమెరాలతో నేరాలను నియంత్రించేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. గ్రామంలోకి అపరిచిత వ్యక్తులు వచ్చిన, దొంగతనాలు, అల్లర్లు జరిగిన సీసీ కెమెరాల సహాయంతో గుర్తించేందుకు వీలుంటుందని అన్నారు. ఒక్క సీసీ కెమెరా వందమంది పోలీసులతో సమానమనిఅన్నారు. సీసీ కెమెరాలతో శాంతి భద్రతలను పరిరక్షించేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. గ్రామాభివృద్ధి కోసం ప్రతిఒక్కరు సహకరించి గ్రామాభివృద్ధిలోభాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళతామని స్పష్టంచేశారు. అభివృద్ధి, సంక్షేమమేతమ ప్రదాన లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కోఆప్షన్ సభ్యులు నసీరుద్దిన్, గ్రామ కమిటి అధ్యక్షులు ప్రకాష్‌రెడ్డి, పి.లాల్‌రెడ్డి బంగారు నర్సిములు, విష్ణువర్ధన్‌రెడ్డి, పి.శ్రీనివాస్‌రెడ్డి, పి.నాగార్జునరెడ్డి, బిచ్చన్న, బీరప్ప, మెకానిక్ క్రిష్ణ, వీరు, వెంకటయ్య, వీరప్ప తదితరులు పాల్గొన్నారు.

# మహాలింగేశ్వర స్వామి ఆలయాన్ని అన్ని హంగులలో తీర్చిదిద్దుతా

**మహా లింగేశ్వర స్వామి ఆలయ నూతన చైర్మన్‌గా ఎదురే మల్లేష్**

**కేశంపేట, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :**

కేశంపేట మండల పరిధిలోని కాకునూరు గ్రామ శివారులో స్వయంభు గా వెలసిన శ్రీ శ్రీ శ్రీ మహాలింగేశ్వర స్వామి ఆలయ చైర్మన్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎగిరే మల్లేష్. , ఆలయ కమిటీ సభ్యులు గా చెట్టమోని బాలరాజు, జట్టురీ నరేందర్ రెడ్డి, కర్రోళ్ల లింగమ్మ, కోడిగంటి జంగయ్య, లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతనంగా ఎన్నుకోబడ్డ చైర్మన్ మల్లేష్ కు సభ్యులకు ఎండోమెంట్ అధికారులు మోహన్ రెడ్డి, రవిశర్మ, శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ మల్లేష్ మాట్లాడుతూ ఆలయాన్ని అభివృద్ధి చేసేందుకు అందరి సహకారంతో ముందుకు వెళ్తానని ఆలయాన్ని హంగులలో తీర్చిదిద్దుతానని ఆలయ అభివృద్ధి నా ముఖ్య ఉద్దేశమని మహాశివరాత్రి ఆలయానికి వచ్చిన భక్తులకు అవసరమైన వసతుల కల్పన మరియు ఆధ్యాత్మిక కార్యక్రమాల నిర్వహణలో నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఆయన అన్నారు. అనంతరం గ్రామానికి నూతనంగా ఎన్నుకోబడ్డ సర్పంచ్, ఉప సర్పంచ్లకు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమం గ్రామ సర్పంచ్ బుడ్డోల రాజు, ఆలయ అర్చకులు మహాలింగం, మాజీ ఉప సర్పంచులు జట్టూరి నాగిరెడ్డి, తైద పర్వతాలు, గ్రామ పెద్దలు సింగిడి



బాధ్యతలు స్వీకరించిన మహాలింగేశ్వర స్వామి ఆలయ నూతన కమిటీ

మల్లారెడ్డి, భవనం కృష్ణా రెడ్డి, కోదూరు, రాములు, శ్రీశైలం, కోదూరు నర్సింలు, సొంటే జంగయ్య,, మోటే శ్రీనివాస్, ఎదిరే శ్రీశైలం, ఎదిరే మహేష్, పోట్ల పల్లి శ్రీనివాస్, పంది లింగం, కోరే నారాయణ, సొంటే మల్లేష్, సొంటే చెన్నయ్య,, తైద శ్రీను, దాన్నీ మల్లేష్, చాకలి వెంకటేష్, కర్రోళ్ల శివశంకర్, దాన్నే వెంకటేష్, గోపని భీమయ్య, డోలు రాజు, తులసి రాములు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



గ్రామ పంచాయతీకి ఫర్నిచర్ ఇస్తున్న సర్పంచ్ అనిత మల్లేష్

## గ్రామ పంచాయతీకి విరాళంగా ఫర్నిచర్

**తలకొండపల్లి ఫిబ్రవరి 4, ప్రభాత వార్త;** తలకొండపల్లి మండలపరిధిలోని దేవుని పడకల్ గ్రామపంచాయతీకి రూ.24వేల విలువగల ఫర్నిచర్ గ్రామ సర్పంచ్ కానుగుల అనిత మల్లేష్ తన స్వంత ఖర్చులతో ఇప్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ అంబటి వెంకటేష్ రావిచెడ్ అంజయ్య గౌడ్ , వార్డు సభ్యులు రావిచెడ్ స్వామి గౌడ్, కడమోని రాము, అంబటి లక్ష్మయ్య, కానుగుల మాధవి మల్లేష్ రాజమోని జ్యోతి లక్ష్మయ్య, మద్దూరి మాధవి మహేష్ రాజమోని మంజుల శ్రీనివాస్ గార్లు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



వనపర్తి ఉచిత్త వైద్య శిబిరంలో చికిత్సలు పొందుతున్న గ్రామస్తులు

**యాచారం, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** సేవా భావతోతో పనిచేస్తే ప్రతి వ్యక్తికి మానసిక ప్రశాంతత లభిస్తుందని అంబేద్కర్ యూత్ అధ్యక్షులు కొంగరి యాదగిరి అన్నారు. బుధవారం యాచారం మండల పరిధిలోని నందివనపర్తి గ్రామంలో అంబేద్కర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మాల్ లైఫ్ స్టార్ హాస్పిటల్ సౌజన్యంతో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని మేనేజింగ్ డైరెక్టర్ పోలేపల్లి వినోద్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కొంగరి యాదగిరి మాట్లాడుతూ..బడుగు బలహీనర్గాల అభివృద్ధి కోసం అంబేద్కర్ యూత్ ప్రణాళికతో సమసమాజ నిర్మాణం కోసం కృషిస్తుందన్నారు. పిలవగానే హెల్త్ క్యాంపు ఏర్పాటు కృషిచేసిన స్టార్ లైఫ్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ పోలేపల్లి వినోద్ కు, సంకల్పంతో ఈ కార్యక్రమానికి ముందుగా వచ్చిన విహెచ్ పిఎస్ రాష్ట్ర నాయకులు కళ్ళ జంగయ్య కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి సుమారు 200 మంది వృద్ధులు సాధారణ ప్రజలందరూ పాల్గొని వైద్య సేవలను పొందారు. కంటి వైద్య పరీక్షలు, అవసరమైన వారికి కళ్లద్దాల కోసం తక్కువ ధరలకు అందించే ప్రయత్నం చేశారు. బీపీ షుగర్ ఇతర సంబంధించిన వ్యాధుల రోగాలను పరీక్షలు నిర్వహించి వారికి కావలసిన మందులను అందజేశారు. మునుముందు భవిష్యత్తులో గ్రామంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి, గ్రామంలో దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని అంబేద్కర్ యూత్ ప్రతిజ్ఞ చేస్తున్నట్లు తెలిపారు, గ్రామంలో విద్య వైద్యం అందరికీ నాణ్యమైనది అందేలా తమ వంతు యూత్ ద్వారా అందించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జనిగే శ్రీశైలం, యూత్ ప్రధాన కార్యదర్శి ఎంజాల అంజయ్య, ముచ్చర్ల వెంకటరమణ, జనిగే వెంకటేష్, జ్యోతి ఎడ్యుకేటెడ్ యూత్ అధ్యక్షులు నూకం కృష్ణ, బండి అలెగ్జాండర్, పెరుమండ్ల రమేష్, వార్డు సభ్యులు బాబర్, చంద్రకాంత్, పంది సుధాకర్, రాకేష్, శ్రీను, పంది నరసింహ, రామచందర్, విష్ణు, రాజు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపిలో స్వార్థ రాజకీయాలు..!

**-- బిజెపిజిల్లా అధ్యక్షులు సుదర్శన్‌గౌడ్-- పార్టీ పదవికి, సభ్యత్వానికి రాజీనామా**

**తాండూరు, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :** వికారాబాద్ జిల్లా తాండూరులో భారతీయ జనతాపార్టీ(బీజేపీ)లో స్వార్థరాజకీయాలు కొనసాగుతున్నాయని పార్టీజిల్లా ఉపాధ్యక్షులు సుదర్శన్‌గౌడ్ ఆరోపించారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బిజెపిలో పార్టీ కోసం పనిచేసే నాయకులకు, కార్యకర్తలకు గుర్తింపు లేకుండా పోయిందని పార్టీ జిల్లా ఉపాధ్యక్షపదవితో పాటు, పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. తండ్రి, మున్సిపల్ మాజీ చైర్మన్ సత్తయ్యగౌడ్ ఆశయాలతో, పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి, బిజెపి పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేయడం జరిగిందని గుర్తు చేశారు. గత మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి పార్టీ నుండి కౌన్సిలర్‌గా పోటీ చేసి స్వల్ప మెజార్టీతో ఓడిపోవడం జరిగిందని తెలిపారు. ఈ సారి ఎన్నికల్లో తన కుటుంబానికి కౌన్సిలర్ టిక్కెట్ ఇవ్వకుండా సొంత పార్టీలోని అనర్హుడికి పార్టీ టిక్కెట్ ఇచ్చారని అన్నారు. వికారాబాద్ జిల్లా కొత్తపల్లి పంచాయితీలో ఓటు హక్కు కలిగి ఉండి, పంచాయితీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకున్న బిజెపి పట్టణ అధ్యక్షులు నాగారం మల్లేశంకు టిక్కెట్ ఇవ్వడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ఈ విషయం రాష్ట్ర అధ్యక్షులు, జిల్లా అధ్యక్షులతో పాటు పార్టీ పెద్దల దృష్టికి తీసుకువెళ్లినా ఎలాంటి స్పందన లేదని అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో పోటీకి అనర్హుడుగా ఉన్న నాగారం మల్లేశం విషయంలో హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయడం జరిగిందని తెలిపారు. తను పోటీ చేస్తున్న 28వ వార్డులో ఓటర్లు బీజేపీకి ఓటు వేస్తే ఆ ఓట్లు చెల్లకుండా పోతాయని, ఈ విషయాన్ని ప్రజలు గమనించాలని అన్నారు. పార్టీలో కొనసాగుతున్న స్వార్థ రాజకీయాలు నచ్చక పోవడంతోనే కన్న తల్లి లాంటి బిజెపి పార్టీ సభ్యత్వానికి, పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు.

## కెటిఆర్‌ను కలిసిన ఉప్పల వెంకటేష్

**తలకొండపల్లి, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** తెలంగాణ భవన్‌లో బుధవారం బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ను మిషన్ భగీరథ రాష్ట్ర మాజీ వైస్ చైర్మన్, తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పలవెంకటేష్ కలిశారు. మున్సిపల్‌ఎన్నికలు జరుగుతున్న తరుణంలో ఉప్పలవెంకటేష్ కేటీఆర్‌ను తెలంగాణ భవన్లో కలిసి పుష్పం అందించారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఎన్నికల పనితీరుపై ఉప్పల వెంకటేష్‌ను కెటిఆర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలందరూ కాంగ్రెస్ ప్రభుత్వం పై వ్యతిరేకతతో ఉన్నారని, రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీల్లో అధికార పార్టీపై తీవ్ర వ్యతిరేకత ఉందని, పార్టీ కార్యకర్తలందరూ సమన్వయంతో పనిచేసి మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించేందుకు కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. బిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



తెలంగాణ భవన్‌లో కేటీఆర్‌ను కలిసిన తలకొండపల్లి మాజీ జడ్పిటిసి ఉప్పల వెంకటేష్

## మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి భూమి పూజ

**చౌడపూర్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** గ్రామాభివృద్దే లక్ష్యంగా పనిచేస్తూ, నిధులను పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని చౌడపూర్ ఎంపిడిఓ సోమలింగం సర్పంచులకు సూచన చేశారు. బుధవారంమండల పరిధిలోని వీరాపూర్ గ్రామంలో పరిగి ఎమ్మెల్యే రాంమోహన్ రెడ్డి ఆదేశాలతో ఉపాదిహామి నిదులతో మంజూరైన మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి గ్రామ సర్పంచ్ మధుసుధన్ రెడ్డి అధికారులతో కలిసి భూమి పూజ చేశారు. గ్రామంలో అభివృద్ది పనులను శరవేగంగా పూర్తి ఛేస్తానన్నారు..ఈ కార్యక్రమంలో ఏఈ శివ, ఉప సర్పంచ్ అమృత వెంకట్రాములు, పంచాయతీ కార్యదర్శి చంద్రకాంత్ , వార్డ్ మెంబర్లు, స్థానిక నాయకులు అనంత రెడ్డి, మహదేవ రెడ్డి, గొల్ల మాసయ్య, రాములు, ముజీబ్ , నవాది, ఆనందం పాల్గొన్నారు.

